జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348
# సందేశం టైమ్స్
నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు
ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 181 | గురువారం | 27 నవంబర్– 2025 | పేజీలు : 4 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..

# నిజమైన సభను తలపించిన 'మాక్ అసెంబ్లీ'

### రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో 'మాక్ శాసనసభ'

అమరావతి,(సందేశం టైమ్స్) : చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చింది. నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభా కార్యక్రమాలు హోరాహోరీగా సాగాయి.

స్పీకర్ ఎన్నిక.. సభా గౌరవంపై హామీ ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కే. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్పీకర్ అధికార, ప్రతిపక్షాలకు సమానమని, సభా నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత స్పందిస్తూ.. "ప్రభుత్వం మెజారిటీతో మా గొంతు నొక్కాలని చూస్తే, మీరే మాకు రక్షణగా నిలవాలి" అని కోరారు.




**175 నియోజకవర్గాల నుంచి విద్యార్థులు పాల్గొని అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహణ**

**స్పీకర్ ఎన్నిక, ప్రశ్నోత్తరాలు, బిల్లుల ఆమోదంతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన సభ**

**రెండు కీలక బిల్లులపై వాడివేడి చర్చ.. ఆందోళనకు దిగిన ప్రతిపక్ష సభ్యులు**

**పిల్లల కోసం భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు**

2 లో



## వేలంలో రూ.81 కోట్లు పలికిన పాత కామిక్ పుస్తకం

**పాత ఇల్లు శుభ్రం చేస్తుండగా దొరికిన సూపర్ మ్యాన్ పుస్తకం అరుదైన పుస్తకం కావడంతో వేలం వేసిన టెక్సాస్ సంస్థ రికార్డు స్థాయిలో 9.12 మిలియన్ డాలర్లకు అమ్మకం**

అమరావతి, (సందేశం టైమ్స్): వారసత్వంగా వచ్చిన ఇంటిని శుభ్రం చేస్తుండగా దొరికిన ఓ పాత పుస్తకం ముగ్గురు యువకులను రాత్రికిరాత్రే కోటీశ్వరులను చేసింది. కామిక్ పుస్తకాల వేలంలో రికార్డు స్థాయిలో భారీ ధరకు అమ్ముడుపోయింది. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు..

2 లో

## రైతుల సమస్యలు పరిష్కరిస్తాం..

# పవన్ కల్యాణ్ భరోసా



అంబేద్కర్ కోనసీమ జిల్లా, (సందేశం టైమ్స్): గత జగన్ ప్రభుత్వంలో రైతులు ఇబ్బంది పడ్డారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను తమ ప్రభుత్వంలో సరిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

మిగతాది 2లో

## పిల్లలకు అర్థమయ్యేలా పుస్తక రూపంలో బాలల భారత రాజ్యాంగం: లోకేష్



అమరావతి, (సందేశం టైమ్స్): రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, పలువురు మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాక్ అసెంబ్లీ డ్రిల్ అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విద్యార్థులతో మాక్ అసెంబ్లీని మెయిన్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేయాలని అకున్నామని తెలిపారు. అయితే రూల్స్ పర్మిట్ చేయవని

మిగతాది 2లో

## తిరుమల పరకామణి కేసు..

**మరోసారి సీఐడీ ముందుకు ధర్మారెడ్డి**



అమరావతి,(సందేశం టైమ్స్): తిరుమల పరకామణి చోరీ కేసులో సీఐడీ విచారణకు టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి హాజరయ్యారు. ఈ కేసులో విచారణకు రావాల్సిందిగా సీఐడీ పిలుపు మేరకు.. ఈరోజు (బుధవారం) విజయవాడ తులసినగర్‌లోని సీఐడీ కార్యాలయంలో ధర్మారెడ్డి విచారణకు వచ్చారు. టీటీడీ మాజీ ఈవోను సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ విచారిస్తున్నారు. పరకామణి కేసులో ఇప్పటికే రెండు సార్లు ధర్మారెడ్డిని సీఐడీ విచారించిన విషయం తెలిసిందే. ఇక నిన్న ఇదే కేసులో టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని సీఐడీ ప్రశ్నించింది. ఈ కేసుకు సంబంధించి పలువురు అధికారులను

## ఎపిలో రైతుల పరిస్థితి దారుణం : వైఎస్.జగన్



వైఎస్సార్ జిల్లా (సందేశం టైమ్స్): ఎపి లో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని.. అరటి పంట రైతుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైందని వైసిపి అధినేత వైఎస్.జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పులివెందుల బ్రహ్మణపల్లిలో అరటి తోటలను పరిశీలించిన జగన్ రైతుల నుంచి పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ . తమ హయాంలో అరటి పంట టన్ను రూ.30 వేలకు పలికిందన్నారు. 3 లక్షల టన్నుల పంటను ఎక్స్‌పోర్ట్ చేశామని తెలిపారు. అరటి ఎక్స్‌పోర్ట్ కోసం అనంతపురం–ఢిల్లీ, తాడిపత్రి–ముంబైకి రైళ్లు నడిపామన్నారు. కేంద్రం నుంచి అవార్డులు తీసుకున్నాం.. కానీ, ఇప్పుడు ఆ ఊసే లేదు అని చెప్పారు. టన్ను రూ.2 వేలకు కూడా కొనేవాడు లేదు అని, పంట చెట్టు మీదే మాగిపోతోందన్నారు.

మిగతాది 2లో

## తీరం దాటిన సెన్యార్..



అమరావతి, (సందేశం టైమ్స్): నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమైందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది ఉత్తర–వాయువ్య దిశగా కదులుతూ గురువారం వాయుగుండంగా, ఆ తరువాత 48 గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో గురువారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 35–55కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, శని, ఆదివారాల్లో కోస్తా, రాయలసీమ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## సుప్రీంకోర్టులో లిక్కర్ కేసు నిందితులకు ఊరట



ఢిల్లీ,(సందేశం టైమ్స్): ఆంధ్రప్రదేశ్ లిక్కర్ కేసు నిందితులకు సుప్రీంకోర్టు లో ఊరట లభించింది. ఈ కేసులో సుప్రీంకోర్టును నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప ఆశ్రయించారు. న్యాయస్థానంలో నిందితులు వేసిన పిటిషన్‌పై (బుధవారం) విచారణ జరిగింది.

మిగతాది 2లో

## సజ్జల జైలుకెళ్లడం ఖాయం..

# బుద్దా వెంకన్న మాస్ వార్నింగ్



విజయవాడ,(సందేశం టైమ్స్): వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి పై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో

# ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..

## నిజమైన సభను తలపించిన 'మాక్ అసెంబ్లీ'

దీనికి స్పీకర్ బదులిస్తూ.. "ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు. కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు.

వాడివేడిగా ప్రశ్నోత్తరాలు.. మొబైల్ వ్యసనంపై చర్చ

స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హోం, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు. అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు.

## పిల్లలకు అర్థమయ్యేలా

## పుస్తక రూపంలో బాలల భారత రాజ్యాంగం: లోకేష్

స్పీకర్ చెప్పడంతో పాటు అసెంబ్లీ ప్రాంగణంలోనే ఈ కార్యక్రమం నిర్వహిద్దామని అన్నట్లు చెప్పారు. ఈ మాక్ అసెంబ్లీ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. భారత రాజ్యాంగాన్ని అడాప్ట్ చేసుకున్న రోజు ఈ రోజు అని.. అందుకే పిల్లలకు అర్థం అయ్యే రీతిలో బాలల భారత రాజ్యాంగాన్ని పుస్తక రూపంలో తెచ్చామని అన్నారు. రాజ్యాంగం భారత దేశపు ఆత్మ అని.. అందుకే మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అబుల్ కలామ్ అజాద్ వంటి వారి గురించి ఈ పుస్తకంలో ఉంచామని వెల్లడించారు.

పిల్లల సక్సెస్‌లో తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుందన్నారు. నైతిక విలువలపై చాగంటి కోటేశ్వరరావు చెప్పినది ఎంతో మంచి మాటన్నారు. చేసిన పనిని ధైర్యంగా తల్లికి చెప్పగలిగితే అందరూ మంచి పౌరులుగా మారుతారని చాగంటి అన్నారని.. ఇదే విషయం ముఖ్యమంత్రికి కూడా తాను చెప్పినట్లు తెలిపారు. చాగంటి కోటేశ్వరరావుకు క్యాబినెట్ ర్యాంకు ఇచ్చి సలహాదారుగా నియమిస్తే.. ఒక్క రూపాయి కూడా వద్దని ప్రభుత్వ బాధ్యతను తన డబ్బులతోనే నిర్వహిస్తామని ఆయన చెప్పారని తెలిపారు. పిల్లల కోసమే ప్రతి ఒక్కరం కష్టపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తున్నామని... చాలా వరకూ సాధించామన్నారు. పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అనుసంధానం కావాలని పిలుపునిచ్చారు.

# ఎపిలో రైతుల పరిస్థితి దారుణం : వైఎస్.జగన్

నెంబర్ వన్‌లో ఉన్న రాష్ట్రం ఈ పరిస్థితికి ఎందుకు దిగజారింది ? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేదని జగన్ విమర్శించారు. ఈ 17 నెలల కాలంలో 16 విపత్తులొచ్చాయి కానీ, రైతులకు కనీస సాయం కూడా అందలేదు అని తెలిపారు. గతంలో తమ హయాంలో సీజన్ ముగిసేలోపు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం అని చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటిదాకా ఇన్‌పుట్ సబ్సిడీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అని అన్నారు. ఎపి లో రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది అని జగన్ అన్నారు. వ్యవసాయమే దండగ అని చంద్రబాబు నమ్ముతున్నారని ఆరోపించారు. అన్నదాత సుఖీభవ కింద రూ.40 వేలు ఇస్తామని.. రూ.10 వేలు కూడా ఇవ్వడం లేదు అని విమర్శించారు. ఆఖరికి ఎరువులు సైతం బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి నెలకొందని ధ్వజమెత్తారు. ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌ను విద్యుత్ ఆదా పేరిట మూసివేయడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న కోల్డ్ స్టోరేజ్‌లు కూడా వాడుకోవడం లేదని అన్నారు. వైసిపి హయాంలో వ్యవసాయం అనేది ఒక పండుగలా జరిగిందని.. చంద్రబాబు సిఎం అయ్యాక ఈ రంగం తిరోగమనంలో పయనిస్తోందని జగన్ మండిపడ్డారు.

# సుప్రీంకోర్టులో లిక్కర్ కేసు నిందితులకు ఊరట

ఈ సందర్భంగా సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ క్రమంలో సరెండర్ నుంచి నిందితులకు మినహాయింపు ఇచ్చింది న్యాయస్థానం. 10 రోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలని సిట్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రిజైండర్ దాఖలు చేసేందుకు ఐదు రోజుల సమయం కోరారు నిందితుల తరపు న్యాయవాదులు. డిసెంబరు 15వ తేదీకి కేసు విచారణ వాయిదా వేసింది. ఇటీవల లిక్కర్ కేసులో ఏపీ హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును లిక్కర్ కేసు నిందితులు ఆశ్రయించిన విషయం తెలిసిందే.

# తిరుమల పరకామణి కేసు..

విచారించిన అనంతరం ధర్మారెడ్డిని మరోసారి సీఐడీ విచారణకు పిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టీటీడీ పరకామణి కేసులో దర్యాప్తు అధికారులు విచారణను వేగవంతం చేశారు. ఈ కేసుకు సంబంధించి గత ఈవోలు, ఛైర్మన్లను అధికారులు విచారించారు. ప్రస్తుతం టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని సీఐడీ మూడో సారి ప్రశ్నిస్తోంది. ప్రధానంగా పరకామణిలో దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తిని రక్షించేందుకు గత ప్రభుత్వంలో కీలకమైన వ్యక్తులే దగ్గరుండి వ్యవహారాన్ని నడిపించారని, చివరకు కేసు పెట్టినా కూడా లోక్‌అదాలత్‌లో కొట్టివేసే విధంగా ఒత్తడి తెచ్చారని, దీనికి సంబంధించి లక్షల్లో చేతులు మారాయనే అభియోగాలు ఉన్నాయి. ఈ క్రమంలో అన్ని కోణాల్లో దర్యాప్తు అధికారులు విచారిస్తున్నారు.గతంలో ధర్మారెడ్డిని రెండు సార్లు విచారించిన సీఐడీ అధికారులు.. ఆయన చెప్పిన విషయాలను రికార్డ్ చేశారు.

# వేలంలో రూ.81 కోట్లు పలికిన పాత కామిక్ పుస్తకం

శాన్ ఫ్రాన్సిస్కోకు చెందిన ఓ మహిళ ఇటీవల కన్నుమూశారు. ఆమెకు ముగ్గురు కుమారులు. ఇటీవల వారు ముగ్గురూ తల్లి పేరు మీద ఉన్న ఇంటిని అమ్మేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఇంట్లోని సామాన్లను తొలగించి శుభ్రం చేస్తుండగా పాతకాలం నాటి సూపర్ మ్యాన్ కామిక్ పుస్తకం దొరికింది. అప్పట్లో ఈ పుస్తకానికి చాలా క్రేజ్ ఉండేదని తెలుసుకున్న ముగ్గురు సోదరులూ దానిని వేలం వేయాలని భావించారు.ఇందుకోసం టెక్సాస్ లోని ఓ వేలం సంస్థను ఆశ్రయించారు. ఈ నెల మొదట్లో ఈ కామిక్ పుస్తకాన్ని వేలం వేయగా.. ఏకంగా 9.12 మిలియన్ డాలర్లకు (మన రూపాయల్లో సుమారు 81.25 కోట్లు) అమ్ముడుపోయింది. ఓ కామిక్ పుస్తకానికి ఇంత ధర పలకడం ఇదే మొదటిసారి అని సదరు వేలం నిర్వహించే సంస్థ పేర్కొంది. దీంతో ఆ ముగ్గురు సోదరులు రాత్రికి రాత్రే కోటీశ్వరులయ్యారు.

# రైతుల సమస్యలు పరిష్కరిస్తాం.. పవన్ కల్యాణ్ భరోసా

ఇవాళ(బుధవారం) అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా రైతన్నలతో సమావేశం అయ్యారు. వారి సమస్యలను విని.. పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడారు పవన్ కల్యాణ్.కోనసీమ రైతులకు గళామవుతా..గొంతువవుతానని ధైర్యం చెప్పారు. అన్నదాతల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికే తాను ఇక్కడకు వచ్చానని.. ఓట్ల కోసం కాదని స్పష్టం చేశారు. శంకరగుప్తం డ్రైన్‌తో తాగునీటి జలాలు ఉప్పుమయంగా మారాయని వివరించారు. జిల్లాలో డ్రైన్ ఆధునికీకరణకు రూ.4వేల కోట్లు అవసరమని తెలిపారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా అన్నదాతల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని మాటిచ్చారు. రైతులు అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. డిసెంబరు రెండో వారంలో రైతన్నలతో మరోసారి సమావేశం నిర్వహిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# సజ్జల జైలుకెళ్లడం ఖాయం.. బుద్దా వెంకన్న మాస్ వార్నింగ్

సజ్జల మళ్లీ నోటి దూల మొదలెట్టారని.. వైసీపీలో ఆయన శకుని, శూర్పణక లాంటి వారని సెటైర్లు గుప్పించారు. సజ్జల గురించి విజయసాయి రెడ్డి ఎప్పుడో చెప్పారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు చంద్రబాబుపై కేసులు ఉన్నట్లు సజ్జల చెప్పడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు బుద్దా వెంకన్న.

వైసీపీకి బుద్ధి చెప్పారు..

వైఎస్సార్ సీఎంగా ఉండగా అనేక విచారణలు చేసినా చంద్రబాబుపై ఎలాంటి తప్పులను చూపలేకపోయారని గుర్తుచేశారు. పిల్ల కాకి అయిన జగన్ మోహన్‌రెడ్డికు ఉండేల్ దెబ్బ ఏం తెలుసు అని ఎద్దేవా చేశారు. చంద్రబాబుపై అన్యాయంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కేసులు పెట్టారని మండిపడ్డారు. ఆ సమయంలో ప్రజలే చంద్రబాబుకు అండగా నిలిచారని చెప్పుకొచ్చారు. 151 నుంచి 11సీట్లతో ప్రజలు వైసీపీని ఓడించి బుద్ధి చెప్పారని విమర్శలు చేశారు. ఇవాళ(బుధవారం) విజయవాడలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు బుద్దా వెంకన్న.

రైతుల మీద మొసలికన్నీరు..

'రైతుల మీద మొసలికన్నీరు కారుస్తున్న సజ్జల గత ఐదేళ్లల్లో ఏం చేశారు. గంజాయిని సాగు చేయించి కోట్లు దండుకున్నారు. జగన్ అండ్ కో పాల్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్దంగా ఉన్నారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి రావడం కలనే. వైసీపీ నాశనం అవడానికి సజ్జల మూల కారణమని మీ నాయకులే చెబుతున్నారు. మద్యం ద్వారా పేదల ప్రాణాలు బలి చేశారు. కోట్ల రూపాయలు దోచుకున్నారు కాబట్టే కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. త్వరలోనే నీ పాత్ర బయటకు వస్తుంది.. నువ్వు జైలుకు వెళ్తావు. ర్యాలీలు, విదేశాలకు వెళ్లే జగన్.. కోర్టుకు వెళ్లమంటే అనారోగ్యం అంటారు. మొన్న కోర్టు మొట్టికాయలు వేస్తే హాజరయ్యారు. విజయసాయి రెడ్డి మీపై చేసిన విమర్శలకు సమాధానం చెప్పే దమ్ము ఉందా. నువ్వు అధికారంలోకి వస్తే చంద్రబాబు సంగతి చూస్తావా. ఏంటి నువ్వు చూసేది... నువ్వు చేసిన ఘోరాలు బయటకు వస్తున్నాయి' అని బుద్దా వెంకన్న హెచ్చరించారు.

# రాజ్యాంగ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత:

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట, 26-11-2025: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడు రాజ్యాంగ నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ కె. నరసింహాతో కలిసి అధికారులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం మన దేశం యొక్క పరిపాలనా మూలస్తంభమని, ప్రతి పౌరుడు రాజ్యాంగ హక్కులను కాపాడుతూ, తన కర్తవ్యాలను నిర్వర్తించాలని పేర్కొన్నారు. సమాజంలో చట్ట పరిరక్షణకు, ప్రజాస్వామ్య బలానికి రాజ్యాంగానుసరణ అత్యంత కీలకమని తెలిపారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, డిపిఓ యాదగిరి, డిఆర్డిఏ పీడీ వి.వి. అప్పారావు, ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాజేష్ మృతికి కారకులపై 306, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి........

### అమాయకమైన దళితులను చంపి డబ్బు ఆశ చూపి తప్పించుకోవడం బాధాకరం........

### రిటైర్డ్ హైకోర్టు జడ్జితో రాజేష్ మృతి పై విచారణ జరపాలి......

### పోలీసుల చిత్రహింసలతోనే రాజేష్ మృతి.........

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ.........



దళిత మాదిగ యువకుడు రాజేష్ మృతి కేసులో కారకులపై 306, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కోదాడ పట్టణంలో రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. నాలుగు రోజులపాటు పోలీసులు చిలుకూరు, కోదాడ రూరల్ స్టేషన్లకు తిప్పి చిత్రహింసలు పెట్టడం మూలంగానే రాజేష్ మరణించాడని ఆయన ఆరోపించారు. దీనికి బాధ్యులైన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి, సిఐ,డిఎస్పీ లపై కేసు నమోదు చేయాలన్నారు. అమాయక దళితులను చంపి, కేవలం డబ్బు ఆశ చూపడం ద్వారా నిందితులు చట్టం నుండి తప్పించుకోవాలని చూస్తున్నారని, ఇది అత్యంత బాధాకరమని అన్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు కలిసి నిందితులను తప్పించేందుకు డబ్బు ఆశ చూపి కేసును నీరుగార్చారని అన్నారు. మా దళితుల ప్రాణాల విలువ కేవలం ఎనిమిది లక్షలు, ఇల్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగంతో లెక్క కట్టారని జరిగిన పరిణామాలు చూస్తుంటే దళితుల మాన, ప్రాణాలకు విలువ లేదనిపిస్తుంది అన్నారు. వర్గీకరణకు సహకరించిన మంత్రి ఉత్తమ్ అంటే తమకు గౌరవం ఉందని కానీ ఆయన సతీమణి శాసన సభ్యురాలు బాధితులకు అండగా నిలవకుండా నిందితులను కాపాడే ప్రయత్నం చేయడం అత్యంత బాధాకరమన్నారు. రాష్ట్ర డీజీపీని కలిసి రాజేష్ మృతి పై నివేదికను అందిస్తామని తెలిపారు. వెంటనే రిటైర్డ్ హైకోర్టు జడ్జి పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, జిల్లా ఇన్చార్జ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ జిల్లా అధ్యక్షులు రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ చీమ శ్రీనివాసరావు, కర్ల నరసయ్య, బిజెపి పార్టీ జిల్లా కో కన్వీనర్ జల్లా జనార్ధన్ రావు, చెరుకుపల్లి శ్రీకాంత్, పగిడిపల్లి ప్రేమ్, ఏపూరి సత్యరాజు, కుక్కల కృష్ణ, కుడుముల శీను, కాంపాటి ఉపేందర్ కుడుముల రాజు, సోమపంగు సురేష్, పిడమర్తి మధు, రాయల గోపి, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, లంజపల్లి శ్రీను, మల్లెపంగు సూరి, పందింటి నవీన్ కుమార్, బచ్చలకూరి ప్రసాద్, చింతిరాల బాలచంద్రుడు, ఇంజమూరి మల్లయ్య, మొలుగూరి రాజు, కొండపల్లి సూర్య ప్రకాష్, ఆకారపు ఏడుకొండలు, కాంపాటి శివాజీ, అమరబోయిన కనకారావు, కర్ల శివ, ఏర్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు......

# సూర్యాపేటలో తొలి విడత పంచాయతీ పోరుకు సర్వం సిద్ధం

## 8 మండలాల్లో 44 నామినేషన్ కేంద్రాల ఏర్పాటు: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






సూర్యాపేట, నవంబర్ 26: సూర్యాపేట జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత నిర్వహణకు అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధమైందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొని జిల్లాలోని ఏర్పాట్లను వివరించారు. జిల్లాలో మొదటి విడత కింద 8 మండలాల పరిధిలో ఉన్న 159 గ్రామపంచాయతీలు, 1442 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయని, ఇందుకోసం 44 నామినేషన్ కేంద్రాలను సిద్ధం చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మొదటి విడత నామినేషన్లు, ఎన్నికల కమిటీల వివరాలతో పాటు ఇతర అన్ని నివేదికలను 'టీ-పోల్' లో అప్‌లోడ్ చేశామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను కూడా కమిషన్‌కు సమర్పిస్తామని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని (Code of Conduct) జిల్లాలో తుచ తప్పకుండా అమలు చేసేందుకు అవసరమైన సిబ్బందిని, ప్రత్యేక నోడల్ టీమ్‌లను ఏర్పాటు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంసీఎంసీ, కోడ్ అమలుకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు కమిషన్‌కు పంపిస్తున్నామని తెలిపారు.అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ.. నామినేషన్ల ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వివిధ కమిటీల పనితీరుపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, డిపిఓ యాదగిరి, డిఆర్డిఏ పిడి వి.వి. అప్పారావు, డివిజనల్ పిఓలు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థలఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

## ఎంపీడీఒ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26నవంబర్ మెదక్: జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పాపన్నపేట, టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్లు ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్లు పరిశీలన, డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు, 2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్లు స్వీకరణకు 147 మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు.ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు.ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో మొదటి రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ న్యాయ దినోత్సవం సందర్బంగా సంగారెడ్డిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించరు




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26నవంబర్: జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి శ్రీమతి జి. భవాని చంద్ర గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా, ఆమె స్వయంగా 'సంవిధాన ప్రతిజ్ఞ'ను చదివి, హాజరైన అందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రసంగిస్తూ రాజ్యాంగ విలువలను రక్షించడం, న్యాయసేవను అందరికీ చేరవేయడం, సమాన న్యాయం అందించడంలో ప్రతి పౌరుడి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.నేషనల్ లా డే ద్వారా రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించుకోవడంతో పాటు ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడానికి ఇది ముఖ్యమైన వేదిక అని శ్రీమతి భవాని చంద్ర గారు అన్నారు. న్యాయ సేవా సంస్థలు, లోక్ అదాలతలు, లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు వేగవంతమైన మరియు అందుబాటు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె వివరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ న్యాయమూర్తులు:

శ్రీమతి కె. జయంతి
శ్రీ డాక్టర్ పి. పి. కృష్ణ అర్జున్
శ్రీమతి జి. సునీత రవీంద్ర రెడ్డి
శ్రీమతి శ్రీలేఖ
శ్రీ డి. వి. ఆర్. తేజో కార్తిక్
శ్రీమతి బి. సౌజన్య
శ్రీమతి ఆర్. అనిత
శ్రీమతి దుర్గా రాణి


ఈ కార్యక్రమానికి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# జోగిపేటలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26నవంబర్: 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జోగిపేటలో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ వేడుకలను జరుపుకున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ జేఎస్ఈ %ూష్ట్రణ% స్కాలర్ మందాల భాస్కర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ మహత్యాన్ని వివరించారు. ఓటు హక్కు పేద, ధనిక భేదం లేకుండా అందరికీ సమానంగా లభించడమే ప్రజాస్వామ్య బలం అని పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలలో సమాన అవకాశాలు కల్పించడం, కార్మికుల పని గంటలను రాజ్యాంగంలో పొందుపరచడం వంటి అంశాలు సమాజ అభివృద్ధిలో కీలకమని తెలిపారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు జిల్లా అధ్యక్షులు ఆందోల్ మల్లేశం, ఇఫ్లు విద్యార్థి బానుతేజ, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బహుజన ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షులు కరుణాకర్, జిల్లా నాయకులు దీనా భాంధవ్, మొగులయ్య, ఎంపీటీసీ రాజు, దుర్గయ్య, పట్టణ అధ్యక్షులు పెండా గోపాల్, పద్మారావు, పోచయ్య, వేణుగోపాల్ సార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్



సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 26: నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ 191ఎన్టీఆర్ కాలనీ లో బాల కోటయ్య గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బొర్రా దేవి చందు ముదిరాజ్ గార్లు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియచేసారు .ఈ కార్యక్రమంలో 7&8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, మేకల మధుసూదన్, 191 ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ పవన్,మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, 191 ఎన్టీఆర్ నగర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ అండ్ ఫైర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు..






**ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు పరచడం జరుగుతుంది.. ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతరములు అక్రమ రవాణా జరగడానికి వీలులేదు.. అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టను కట్టుదిట్టంగా నిర్వహించాలి.. గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్..**

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26నవంబర్: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అధికారులు సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతరములు అక్రమ రవాణా జరగకుండా ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ లతో కోఆర్డినేషన్ తో చెక్‌పోస్టులను నిర్వహించాలని అన్నారు. ఎస్.హెచ్.ఓ లు తమ, తమ ఏరియాలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. అక్కడి పరిస్థితులను సమీక్షించాలని అన్నారు. హిస్టరీ షీటర్లను, గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని సత్ప్రవర్తన కోరుతూ.. ముందస్తుగా బౌండ్ ఓవర్ చేయాలన్నా సూచించడం జరిగింది. నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ దూరంలో మార్క్ చేయించాలని, వీడియో రికార్డింగ్ చేయించాలని అన్నారు. ఎన్నికల ప్రశాంత వాతావరణాన్ని ప్రభావితం చేసే విధంగా ఇతర వ్యక్తులను గాని, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా సామాజిక మాధ్యమాలలో అనుచిత వ్యాఖ్యలు చేసిన, ఫార్వార్డ్ మెసేజ్ చేసి, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే.. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు తెలియజేశారు. ఎన్నికలకు సంబంధించిన పోలీస్ సిబ్బంది ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఈ కాన్ఫరెన్స్ నందు అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎ. ఆర్ డిఎస్పీ నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎలెక్షన్ సెల్ ఇన్స్పెక్టర్స్ ప్రవీణ్ రెడ్డి, సదా నాగరాజు, ఎలెక్షన్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో మందుబాబుల వీరంగం..
# ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి




మహబూబాబాద్ జిల్లా, నవంబరు26(సందేశం టైమ్స్): రాష్ట్రంలో ఆర్టీసీ డ్రైవర్లపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల హకీంపేట డిపో సిబ్బందిపై కొందరు దుండగులు దాడికి పాల్పడిన ఘటన మరవక ముందే.. తాజాగా నర్సంపేటలో ఓ ఆర్టీసీ డ్రైవర్‌పై మందుబాబులు వీరంగం సృష్టించారు. తాము ఎమ్మెల్యే బంధువులమని చెప్పుకుంటూ మద్యం మత్తులో నానా హంగామా చేశారు.మంగళవారం రాత్రి కొందరు వ్యక్తులు హైదరాబాద్ నుంచి మహబూబాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎక్కారు. డ్రైవర్ పక్కనే ఉన్న గేర్ బాక్స్‌పై కూర్చొన్నారు. ఇంతలో తాము ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి బంధువులమంటూ హంగామా స్టార్ట్ చేశారు. తాగిన మైకంలో బూతు పురాణం మాట్లాడుతూ తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించారు. దీనిని అడ్డుకోబోయిన ఆర్టీసీ డ్రైవర్‌పై గొడవకు దిగారు. అనంతరం ఆయనపై దాడి చేశారు. దీంతో బాధిత డ్రైవర్ బస్సును నేరుగా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. దాడికి పాల్పడిన యువకులను డ్రైవర్, ప్రయాణికులు పోలీసులకు అప్పగించారు.

# శాలిబండ అగ్నిప్రమాదం...
# షాపు యజమాని మృతి



హైదరాబాద్, నవంబరు26(సందేశం టైమ్స్) : పాతబస్తీ శాలిబండలోని గోమతి ఎలక్ట్రానిక్స్ అగ్నిప్రమాద ఘటనలో షాపు యజమాని శివకుమార్ బన్సాల్ మృతి చెందాడు. ఈ ఘటనలో 80 శాతం కాలిన గాయాలతో డీఆర్‌డీవో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శివకుమార్.. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శివకుమార్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. షాపు యజమాని మృతితో గోమతి ఎలక్ట్రానిక్స్ ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య రెండుకు చేరింది. అలాగే ఈ ఘటనలో గాయపడిన మరో ఆరుగురు బాధితులు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

కాగా.. సోమవారం రాత్రి 10:30 గంటల సమయంలో గోమతి ఎలక్ట్రానిక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షాపులోని ఎలక్ట్రానిక్ వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. అయితే ఓ కారు స్పీడ్‌గా వచ్చి షాపును ఢీకొనడం వల్ల ప్రమాదం జరిగిందని మొదట వాదనలు వినిపించాయి. కారు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజాలు బయటకు వచ్చాయి. ముందుగా గోమతి ఎలక్ట్రానిక్ షాపులోనే అగ్నిప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. షాపులోని రిఫ్రిజిరేటర్లు, ఏసీ కంప్రెషర్లలో భారీ పేలుడు జరిగింది. ఈ పేలుళ్ల ధాటికి షాపు బయట పార్క్ చేసి ఉన్న కారు పల్టీలు కొట్టింది. కారు అద్దాలు పగులగొట్టి డ్రైవర్ బయటకు వచ్చేయగా.. ఆ తరువాత మంటలు వ్యాపించి కారు మొత్తం కాలిబూడిదైంది. ఈ ఘటన జరిగిన సమయంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోగా.. ఈరోజు షాపు ఓనర్ మరణించాడు.

# తాగునీటితో కారు కడిగిన వ్యక్తి..
# రూ.10వేల జరిమానా




హైదరాబాద్ సిటీ: నవంబరు26(సందేశం టైమ్స్): జలమండలి సరఫరా చేసే తాగునీటితో కారు కడిగిన వ్యక్తికి అధికారులు రూ.10వేల జరిమానా విధించారు. ఈ సంఘటన బంజారాహిల్స్‌లో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. వాటర్‌బోర్డు ఎండీ అశోక్‌రెడ్డి బంజారాహిల్స్ ప్రధాన రహదారిపై వెళ్తుండగా.. రోడ్ నంబర్–12లో ఓ వ్యక్తి జలమండలి సరఫరా చేస్తున్న నీటితో కారు కడుగుతూ కనిపించారు. దీంతో అక్కడికి వెళ్లిన ఎండీ సదరు వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించడం ఏమిటని నిలదీశారు. అంతటితో ఆగకుండా అతడికి నోటీసు అందించి, జరిమానా విధించాలని సంబంధిత మేనేజర్‌ను ఆదేశించారు. ఈ క్రమంలో అధికారులు సదరు వ్యక్తికి రూ.10వేల జరిమానా విధించారు.

# మొత్తం 2,735 చ.కి.మీ..
# అతిపెద్ద నగరంగా హైదరాబాద్ అవతరణ

**– విస్తరణకు రాష్ట్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్**
**– 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు విలీనం..!**
**– ఆయా ప్రాంతాల్లో ఒక్కసారిగా తొలగిన రాజకీయ భ్రమలు**




హైదరాబాద్ సిటీ:నవంబరు26(సందేశం టైమ్స్): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధి మరింత విస్తరించనుంది. ఔటర్ రింగ్ రోడ్డు అవతలి వరకు వెళ్లనుంది. సుమారు 2,735 చ.కి.మీ. పరిధి వరకు పెరిగి అతిపెద్ద నగరంగా అవతరించనుంది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఔటర్ పరిధిలోని, అవతల గల 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్‌ఎంసీ)లో విలీనం చేయడానికి నిర్ణయించారు. దీంతో జీహెచ్‌ఎంసీ సేవలు మున్ముందు ఔటర్ అవతలి వరకు గల ప్రాంతాల వరకు అందనున్నాయి.

%అయితే విలీన ప్రక్రియతో ఆయా ప్రాంతాల్లో స్థానికులకు ఒక్కసారిగా రాజకీయ భ్రమలు తొలగిపోయాయి. 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా చైర్మన్లు, మేయర్‌గా పదవులు అనుభవించాలని భావించిన వారికి నిరాశ ఎదురయ్యింది. మున్ముందు జీహెచ్‌ఎంసీ ఒకే పాలకమండలిగా ఉంటుందా.? లేక పాలనా సౌలభ్యం కోసమంటూ వికేంద్రీకరణ చేస్తారా? అనే సందేహాలు నెలకొన్నాయి. మూడు పోలీసు కమిషనరేట్ల మాదిరిగా.. జీహెచ్‌ఎంసీని కూడా మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా మార్పు చేస్తారని ప్రచారం జరుగుతోంది.

నార్సింగ్: జీహెచ్‌ఎంసీలో శివారు మున్సిపాలిటీల విలీన ప్రతిపాదనపై మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ఈ ప్రతిపాదనను కాలనీ సంఘాలు స్వాగతిస్తుండగా, రాజకీయ పార్టీలు మాత్రం ఇప్పుడే విలీనం వద్దంటూ మొరపెట్టుకుంటున్నాయి. నార్సింగ్, మణికొండ, బండ్లగూడ మున్సిపాలిటీల్లోని 60 శాతం కాలనీ సంక్షేమ సంఘాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌లో కలిపితే మరింత మెరుగైన అభివృద్ధి జరుగుతుందని హుడాకాలనీ మాజీ అధ్యక్షుడు సీతారాందాసు పేర్కొన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీతో ఇతర రాజకీయ పార్టీలు వారు మాత్రం ఒక్క అవకాశం కల్పించాలని, ఒక దఫా మున్సిపాలిటీలుగానే ఉంచాలని కోరుతున్నారు.%కాంగ్రెస్ పార్టీ నాయకులు మరో అడుగు ముందుకు వేసి బండ్లగూడ, నార్సింగ్, మణికొండలను కలిపి ఒకే మేజర్ మున్సిపాలిటీ చేయాలని కోరుతున్నారు. ఈ మూడింటిని హైదరాబాద్‌లో కలపవద్దని పీసీసీ అధికార ప్రతినిధి, కోకాపేట మాజీ సర్పంచ్ ముంగి జైపాల్‌రెడ్డి కోరుతున్నారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి = దృష్టికి తీసుకెళతామని తెలిపారు. నార్సింగ్, మణికొండ, బండ్లగూడాతో పాటు శంషాబాద్‌ను కూడా జీహెచ్‌ఎంసీలో విలీనం చేయవద్దని, మున్సిపాలిటీలుగా ఉంచాలని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్?గౌడ్ డిమాండ్ చేస్తున్నారు.

# ప్రిన్సిపాల్ వద్దంటూ రోడ్డుపై
# పడుకొని విద్యార్థుల ధర్నా



లఇచ్చోడ, నవంబరు26 (సందేశం టైమ్స్): సమస్యలపై ప్రశ్నిస్తే ప్రిన్సిపాల్ తిడుతున్నారని, వేధిస్తున్నారని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మహాత్మా జ్యోతిబాపూలె పాఠశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై అడ్డంగా పడుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ నారాయణ తమను వేధిస్తున్నాడని రెండు రోజుల క్రితం వారు 'ఈ ప్రిన్సిపాల్ మాకు వద్దు' అంటూ లేఖ రాసి నారాయణకే అందించారు. దీంతో, ఆగ్రహానికి గురైన ప్రిన్సిపాల్.. నేను పాఠశాల నుంచి వెళ్లిపోవాల్సి వస్తే మిమ్మల్ని చంపి వెళ్లిపోతానని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో కొందరు విద్యార్థులు మంగళవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్ర?ధాన రహదారిపై పడుకొని ఆందోళనకు దిగారు. ప్రిన్సిపాల్ మారితే గాని పాఠశాలకు వెళ్లబోమన్నారు. పోలీసులు పిల్లలకు నచ్చజెప్పి పాఠశాలకు పంపించారు. ఈ ఘటనపై ప్రిన్సిపాల్ నారాయణను వివరణ కోరగా.. విద్యార్థులు సీక్రెట్‌గా ఫోన్‌లు వాడుతున్నారని, ఆ ఫోన్‌లు తీసుకున్నందుకు విద్యార్థులు అలా చేశారని చెప్పారు.

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



వడ్డేపల్లి, నవంబరు26(సందేశం టైమ్స్): మైనార్టీ కార్పొరేషన్ అం దించే కుట్టు మిషన్లను ముస్లిం మహి ళలు సద్వినియోగం చేసుకోవాల ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ నుంచి విడుద లైన కుట్టు మిషన్‌లను శాంతినగర్ భవానీ ఫంక్షన్ హాల్‌లో మహిళలకు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌లతో కలి సి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ముస్లిం మహిళలకు ఒక అన్నగా, ఒక తమ్ము డిగా అండగా ఉంటూ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి మీకు రావాల్సిన నిధుల మంజూ రుకు, పథకాలను అమలుకు తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటివ రకు మహిళలకు అందాల్సిన పథకాలను సక్రమంగా అమలుచేయాలని అధికారు లను, రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే కోరారు. అలంపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడి పిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

(Sandesham Times) TG TEL/25/A0348“Title: Sandesham Times“Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206“Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,“3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206“ Phone: 9052045435.“Printed at: Sunday Printing Press,“3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006